వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 08 నవంబర్ 2023

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### సమీక్షలో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్



**రాయచోటి, నవంబరు 7, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహ‌న్‌రెడ్డి ఈనెల 9వ తేదీ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ గిరీష పీఎస్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్ నుంచి సీఎం వెళ్లే రహదారి పొడవునా సచివాలయం సిబ్బందిని నియమించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలత్తెకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్వాయ్ వెంట అంబులెన్స్ ఉండేలా చూడాలన్నారు. సమీక్షలో జిల్లా ఎస్పీ కృష్ణారావు, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**గుర్రంకొండ, నవంబర్ 7, ప్రభాతవార్త**



పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం అందించాలని ఎంపిటిసి ఖదీర్ అన్నారు. మంగళవారం స్థానిక ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మధ్యాహ్న భోజనం ఎలా వుందో విద్యార్థులందరినీ అడిగి తెలుసుకొన్నారు. అనంతరం స్వయంగా భోజనాన్ని తిని చూడగా చాలా రుచికరంగా వుందని యాజమాన్యాన్ని ప్రశంసించారు.కోడిగుడ్డుతోపాటు వెజిటబుల్ బిర్యాని, చిక్కీలను ఖదీర్‌తోపాటు, ఎంఇఒ సురేంద్ర బాబు కలిసి వడ్డించారు. రోజూ రుచి కరమైన భోజనం అందిస్తున్నారని విద్యార్థులు చెప్పారన్నారు. విధ్యార్థుల భోజనం అనంతరం ప్రతిరోజూ అన్నముతోపాటు, కూరలు కూడా మిగులుతున్నాయని ఎంపిటిసి ఖదీర్‌కు విన్నవించారు. విద్యార్థులు మాకు రోజూ రుచికరమైన భోజనం అందిస్తున్నారని చెప్పడంతో ఖదీర్, సురేంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నూర్, హౌసింగ్ డైరెక్టర్ మురాషావలి, మగ్బిరా బాబు పాల్గొన్నారు.

# ఎక్కడి సమస్యలు అక్కడే..!

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**

- సుదీర్ఘ కాలంగా అభివృద్ధి లేని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం
- దశాబ్దాలుగా పార్లమెంటు సభ్యుల హామీలకు కొదవలేదు
- కేంద్ర మంత్రి పదవులు దక్కినా అభివృద్ధిపరంగా సాధించింది శూన్యం..

రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలో ఎక్కడి సమస్యలు అక్కడే పడి ఉన్నాయి. దశాబ్దాలుగా ఇక్కడి పార్లమెంటు సభ్యులు కృషి లోపంగా సమస్యలు పురోగతి లోపించింది. వివిధ వర్గాల ప్రజల నుండి ఎన్నిమార్లు విజ్ఞప్తులు చేసినా సమస్యలు మాత్రం కొలిక్కి వచ్చింది లేదు. పార్లమెంటు సభ్యులు ఎన్నికవుతూ వస్తున్నా ఈ పార్లమెంటు నియోజకవర్గం సమస్యలు పరిష్కరించే నాధుడెవరన్నది ఆ దేవుడికే తెలియాలి. సుదీర్ఘకాలంగా రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం అభివృదికి నోచుకోని పరిస్థితి. దశాబ్దాలుగా ఇక్కడి నుండి ఎంపిక వుతూ వచ్చిన పార్లమెంటు సభ్యులు ఈ నియోజకవర్గం అభివృద్ధిపై ఇచ్చిన హామీలకు కొదవలేదు. ఇక్కడి నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రులైనా ఫలితం శూన్యం. దశాబ్దాలుగా ఇక్కడి నుండి ఎన్నికవుతూ వస్తున్న పార్ల మెంటు సభ్యులు రైల్వేపరంగా అభివృద్ధి సాధించింది ఏమీ లేదు. కనీసం స్టాపింగ్ వసతిని కల్పించమని ఇక్కడి ప్రజలు కోరినా ఫలితం లేకపోగా మరికొన్ని రైళ్లకు కూడా స్టాపింగ్ వసతిని తొలగించారంటే ఈ నియోజకవర్గం పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం రాజంపేట పార్లమెంటు సభ్యులు పి.మిధున్ రెడ్డి పార్లమెంటులో ప్రొటెం స్పీకర్‌గా ఉన్నారు. అభివృద్ధి పరంగా నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో పయనించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నా ఉపయోగం లేదు. ఈ పార్లమెంటు నియోజకవర్గంలోని సమస్యలు ఒకసారి పరిశీలిస్తే రాజంపేట పార్లమెంటు స్థానం నుండి ఎ.సాయి ప్రతాప్ 6 మార్లు, పి.పార్థసారధి నాలుగు మార్లు, పి.మిధున్‌రెడ్డి రెండుమార్లు, ఎస్.పాలకొండ్రాయుడు, గునిపాటి రామయ్య ఒకమారు విజయం సాధించారు. సాయి ప్రతాప్, పి.పార్థసారధిలు కేంద్రంలో మంత్రులుగా కూడా పనిచేశారు. పి.పార్థసారధి కేంద్రంలా చక్రం తిప్పే సామర్థ్యం కలిగిన నేతగా అప్పట్లో గుర్తింపొందారు. సాయిప్రతాప్ అయితే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు సన్నిహితంగా ఉంటూ వచ్చారు. వీరెవ్వరూ రైల్వేపరంగా రైల్వే హామీల పరిష్కారంలో ఏ మాత్రం పురోభివృద్ధి సాధించలేక పోయారనే చెప్పవచ్చు. రైల్వే సమస్యలు పరిష్కారానికి మాత్రం ఇచ్చిన హామీలకు కొదవలేదు. డివిజన్, పార్లమెంటు కేంద్రమైన రాజంపేట రైల్వేస్టేషన్‌ను ప్రయాణీకులకు అనుగుణంగా అన్ని విషయాలలో అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఒక మంచి క్యాంటిన్ వసతితో పాటు టెలీఫోన్ సౌకర్యాలు కలి ్పంచాల్సి ఉంది. పండ్ల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ప్రముఖ కేంద్రమైన రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ కు తగినట్టు పార్శిల్ వ్యాన్ సదుపాయం లేకపోవడంతో అధికంగా లారీలను రైతులు ఉపయోగించుకునే పరిస్థితులున్నాయి. రాజంపేట పరిసర ప్రాంతాల నుండి దాదాపు 30వేల పైచిలుకు గల్ఫ్ దేశాలైన కువైట్, కత్తర్ దేశాల్లో ఉపాధి కోసం వెళ్ళి ఉన్నారు. పార్లమెంటు స్థానంలో అయితే ఈ సంఖ్య లక్షకు పైబడే ఉంటుంది. రాజంపేట, రైల్వేకోడూరు రైల్వేస్టేషన్‌ల మీదుగా కొత్త రైళ్లు ప్రవేశపెట్టకపోయినా కనీసం ఈ రైల్వేకేంద్రం మీదుగా వెళ్లే అన్ని రైళ్లకు ఈ స్టేషన్స్‌లో స్టాపింగ్ వసతి కల్పించే విషయంలో కూడా ఇక్కడి పార్లమెంటు సభ్యులు విఫలమవ్వడం దురదృష్టకరం. రేణిగుంట-గుంతకల్ మార్గంలో షటిల్ రైలు సర్వీ సులు ప్రవేశపెడ్తామని చెప్పి దశాబ్దాలవుతున్నా ఫలితం లేదు. రోజు చెన్నై- హైదరాబాద్ తో పాటు ముంబాయి పట్టణానికి రాజంపేట పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వెళుతుంటారు. కనుక వీరికి రైల్వేపరంగా ప్రత్యేక సౌకర్యాలు రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో కలి ్పంచాల్సి ఉంది. రాజంపేట డివిజన్ మామిడి, నిమ్మ, అరటి, బొప్పాయి పండ్ల తోటలకు ప్రసిద్ధి. వీటిని ముం బాయి, చెన్నై, కలకత్తా, కొచ్చిన్, అహమ్మదాబాద్, బెంగుళూరు నగరాలకు నిత్యం రవాణా జరు గుతుంటుంది. నందలూరు రైల్వేకేంద్రంలో లోకోషెడ్‌తో పాటు అన్నీ వసతు లున్నా గూడ్స్ తయారీ ఇతరత్రా అభివృద్ధి చేసేందుకు వీలున్నా అభివృద్ధి ముందుకు సాగని పరిస్థితి. ప్రస్తుతం రేణిగుంట- గుంతకల్ రైలుమార్గంలో ప్రయాణిస్తున్న రైళ్ల సంఖ్య సర్కార్ ఇతర ప్రాంతాలతో చూస్తే 40 శాతం కూడా ఉండవంటే అతిశయోక్తి కాదు. ఇందుకు కారణం దశా బ్దాలుగా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, పార్లమెంటు సభ్యులు రైల్వే సమస్యల పరిష్కారంలో నిర్లక్ష వైఖరే కారణంగా కనిపిస్తోంది. రానున్న రోజుల్లోనైనా కొత్త రైళ్ళను ఈ మార్గంలో ప్రవేపెట్టేందుకు కృషి చేస్తే మంచిది. పారిశ్రామికంగా పూర్తిగా వెనుకబడిన నియోజక వర్గంగా రాజంపేట ఉంది. కడప-రేణిగుంట హైవే నాలుగురోడ్ల పెంపునకు నిర్ణయించినా పనులు పురోగతి లోపించింది. పండ్ల తోటల రైతాంగానికి అవసరమైన సదుపాయాలు ఏమాత్రం కల్పించని పరిస్థితి. సరైన మార్కెటింగ్ వసతులు లేకపోవడంతో పాటు గిట్టుబాటు ధరలు వచ్చేవరకు తమ పండ్లను నిల్వ ఉంచు కునేందుకు శీతల గిడ్డంగులు లేవు. దీంతో వాణిజ్య పంటల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. అన్ని రకాలుగా వెనకబడిన రాజంపేట పార్లమెంటు నియోజక వర్గం పురోగతి ఎప్పటికి సాధ్యపడుతుందో వేచిచూడాలి.




## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా

# ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి



**వేంపల్లి నవంబర్ 7, ప్రభాతవార్త**

జిల్లాలో ఈ నెల 9, 10 తేదీల్లో పర్యటించనున్న ముఖ్య మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం పులివెందుల, ఇడుపులపాయ ఎస్టేట్‌లో హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్. ప్రాంగాణాలను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ లతో కలిసి పరిశీలించారు. మొదటగా పులివెందులలోని బాకరాపురం హెలిప్యాడ్, శ్రీకృష్ణ దేవాలయం, ఏపి సిఏఆర్ఎల్ ఆవరణలోని ఆదిత్య బిర్లా టెక్స్ టైల్స్ , వ్యవసాయ, ఉద్యాన కళాశాల ప్రాంగణాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం శిల్పారామంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందులో ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసే.. జిప్ లైన్, డా. వైఎస్ఆర్ విగ్రహం, మ్యూజిక్ వాటర్ ఫౌంటెన్ లను పరిశీలించారు. అనంతరం.. ఇడుపులపాయ ఎస్టేట్ లో.. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి బసచేసే గెస్టు హౌస్, నూతనంగా నిర్మితమైన ఆర్.కె. వ్యాలీ పోలీస్ స్టేషన్ భవనం, నెమళ్ల పార్కులో ప్రజాప్రతినిధుల రివ్యూ మీటింగ్ సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ, జేసీ, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పులివెందుల, ఇడుపులపాయ ఎస్టేట్ ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్న వారందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కిం గ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడ ఓఎస్డీ అనిల్‌కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, జమ్మల మడుగు ఆర్డిఓ శ్రీనివాసులు, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, పోలీసు, ఫైర్ అధికారులు, మున్సిపల్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమంలో బద్వేలు ఎమ్మెల్యే సుధా

**బద్వేలు నవంబర్ 7, ప్రభాతవార్త**

రైతు చల్లగా ఉంటేనే..రాజ్యం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతోందని బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధ అన్నారు. మంగళవారం సత్యసాయి జిల్లా నుండి రైతులకు పిఎం కిసాన్ "వైఎస్ఆర్ రైతు భరోసా" 5వ ఏడాది రెండవ విడత ఆర్థిక సాయాన్ని.. కంప్యూటర్ బటన్ నొక్కిరైతుల ఖాతాలకు నేరుగా బదిలీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ మండలం బయనపల్లిలోని పి.బొజ్జిరెడ్డి కన్వెన్షన్ హాలు నుండి బద్వేల్ ఎమ్మెల్యే సుధ, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు తిరుపాల్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ సలహాదారు నాగార్జున రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మెన్ ఝాన్సీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం ఎమ్మెల్యే సుధ ముఖ్య అతిథులతో కలిసి.. జిల్లాలో పిఎం కిసాన్ "వైఎస్ఆర్ రైతు భరోసా" ద్వారా వరుసగా 5వ ఏడాది రెండవ విడతగా.. జిల్లాలో 210481 మంది రైతులకు గాను.. రూ. 85.94 కోట్ల 'రైతు భరోసా సాయం'తో పాటు 2114 మంది కౌలు రైతులకు రూ.2.591 కోట్ల నగదు మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో రైతులకు అందజేశారు. సుధ మాట్లాడుతూ... రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 5వ ఏడాది రెండవ విడత "వైఎస్సార్ రైతు భరోసా" సాయాన్ని అందించడం ద్వారా.. వ్యవసాయం పై రైతుల్లో మరింత మక్కువ పెరిగిందన్నారు. దేశంలోనే తొలిసారి గా కౌలు రైతులతో పాటు దేవదాయ, అటవీ భూములను సాగు చేస్తున్న వాస్తవ సాగుదారులకు కూడా వైఎస్సార్ రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 2023%--%24 సీజన్‌కు సంబంధించి పెట్టుబడి సాయాన్ని ఒకేసారి



రైతులకు అందజేయడం అభినందనీయం అన్నారు. అర్హత ఉండీ "వైఎస్ఆర్ రైతు భరోసా" పథకం లబ్ది ఇంకను పొందని వారుంటే.. సంబంధిత వార్డు లేదా గ్రామ వాలంటీర్లను, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను, మండల వ్యవసాయ అధికారిని గానీ సంప్రదించాలన్నారు. ఆర్బి కెల్లో.. నిరంతరం రైతులకు సలహాలు సూచనలు అందేలా.. కాల్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వర రావు,బద్వేల్ మున్సిపల్ ఛైర్మెన్ రాజ గోపాల్ రెడ్డి,అడా ఛైర్మెన్ గురు మోహన్, సదర కార్పొరేషన్ ఛైర్మెన్ రవణమ్మ, బద్వేల్ నియోజకవర్గ ఎంపీపీ లు,జెడ్పీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, వ్యవసాయశాఖ అనుబంధ శాఖల అధికారులు, లబ్దిదారులయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులున్నాయ్ పనే లేదు

**రాయచోటి, నవంబరు 6, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వెనకబడిన తరగతుల సంక్షేమం చూసేందుకు ఆ కులాల వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు గాను వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని కులాల వారి కోసం ప్రత్యేకంగా 56 కార్పొ రేషన్లను ఏర్పాటు చేసింది. ఆ కార్పొరేషన్ల ద్వారా వాటి పరిధిలో ఉన్న సామాజిక వర్గాల వారికి పలు రకాలుగా రుణాలు ఇతరత్రా ఆర్థిక సహాయం అందించాలన్న మంచి లక్ష్యంతో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసి వాటికి ఛైర్మన్‌లను, డైరెక్టర్లను నియమించింది. అన్న మయ్య జిల్లాలో పలువురికి కార్పొరేషన్ డైరెకర్ పదవులు లభించింది. వీరి పదవీ కాలం 2 సంవత్సరాలు పూర్తి కావ డంతో ఈ సంవత్సరం జనవరి 20వ తేదీన వీరి పదవీ కాలాన్ని మరో రెండు సంవత్సరాలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఉత్తర్వులు జారీ చేసింది. 2024 జనవరి నాటికి 3 సంవ త్సరాలు వీరు పదవులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఛైర్మన్‌లకు డైరెక్టర్లకు గౌరవ వేతనాలు కూడా ప్రభుత్వం అందిస్తూ వస్తోంది. విజయవాడలో ఈ కార్పొరేషన్లకు కార్యా లయం కూడా నిర్మించింది. అంత వరకు అంతా బాగున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్పొరేషన్లకు ఇంత వరకు నిధులు కేటాయించకపోవడంతో కార్పొరేషన్ డైరెక్టర్లు తమ సామాజిక వర్గాల వారు తమ వద్దకు కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం కోసం వస్తుంటే వారికి ఎటువంటి సహాయం అందించలేకపోతున్నామని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి తాము ఛైర్మన్, డైరెక్టర్ హోదాలతో ఉన్నప్పటికీ తమ కులాల వారు చిన్న పరిశ్రమలు పెట్టుకుంటా మని అదే విధంగా చిన్న వ్యాపారాలు చేసుకుంటామని ఇలా పలువురు తమ వద్దకు వస్తున్నప్పుడు వారికి ఏమి సమాధానం చెప్పాలో తెలియడం లేదని అభిప్రాయం కొందరి నుంచి వ్యక్తమవుతోంది. పదవులతో పార్టీ కార్య క్రమాలలోనూ ప్రభుత్వ కార్యక్రమాలలోనూ చురుగ్గా పాల్గొనడానికి అవకాశం కలిగింది కానీ తమ వారికి సహాయం చేయడానికి మాత్రం పనికిరాకుండా పోతున్నా మన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ పెట్టి నప్పుడు ఏ ఆశయంతో పెట్టిందో ఆ మేరకు వారికి నిధులు కేటాయించకపోవడం కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఉత్సవ విగ్రహాలుగా మాదిరి ఉండిపోవాల్సి వస్తోంది. మరో ఐదుమాసాలలో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కార్పొ రేషన్లకు నిధులు కేటాయిస్తే తమ తమ కులాల వారికి ఎంతో కొంత సహాయం చేసేందుకు అవకాశం ఉంటుందని ఎన్నికల్లో చెప్పుకునేందుకు ఇది ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందన్న అభిప్రాయం కొందరి లో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటి ద్వారా అన్ని వెనక బడిన సామాజిక వర్గాల వారికి ఏదోవిధంగా ఆర్థికంగా చేయూత ఇవ్వడం జరుగుతుందని కొంత మంది మహిళలకు కూడా చేయూత కింద ఆర్థిక సహాయం ప్రభుత్వం అంది స్తుందని కొంత మంది ఛైర్మన్లు, డైరెక్టర్లు తెలియజేస్తూ కార్పొ రేషన్లకు నిధులు మంజూరు చేస్తే మరికొంత మంది నిరుద్యోగ యువతకు ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలకు తమ సామాజిక వర్గాల వారికి తోడ్పాటు అందించేందుకు అవకాశం ఉంటుందని వారంటున్నారు.

ప్రజల సౌకర్యార్థం మరిన్ని మెరుగైన సేవలు : ఆర్‌టిసి డీఎం 2లో

కడప కమిషనర్ దృష్టికి రోడ్ల విస్తరణ సమస్యలు 2లో

## దళారీ వ్యాపారుల దగాతో

# మోసపోతున్న పండ్లతోటల రైతులు

### - నిలువునా ముంచుతున్న అరటి, బొప్పాయి వ్యాపారులు

**ఓబులవారిపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త**



దళారీ వ్యాపారీ వ్యవస్థ రైతులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ఒక్కొక్కరికి రైతులకు ఒక్కో రేటు చెబుతూ కొం దరు రైతులు అరటికాయ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. 20 రూపాయలు ఉండే కేజీ అరటి ఓబుల వారి పల్లె మండలానికి చెందిన ఓ దళారీ వ్యాపారి 13 కేజీల కాయలు కొంటామని లేదంటే మాకు నష్టం వస్తుందని రైతులను మోసం చేస్తున్నారు. అదే తరహాలో ఒక గంట వ్యవధిలో వేరే రైతును ప్రోత్సహించి వేరే వ్యాపారి ద్వారా అరటికాయలను కేజీ రూ.18 చొప్పున కాయలు కొట్టించి పంపించారు. ఈ వ్యత్యాసం చూస్తుంటే సంవత్సరం పాటు కష్టపడి అప్పులు చేసి పండించిన పంట రైతుకు గిట్టుబాటు ధర లేకుండా గంటల వ్యవధిలోనే రైతుకు గిట్టుబాటు ధర లేకుండా వేల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న దళారులు రైతులను మోసం చేస్తున్నారు. ఇటువంటి రైతులకు బుద్ధి చెప్పి చట్టపరమైన చర్యలు తీసుకొని వీరిపైన కేసులు నమోదు చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. దళా రులు దర్జాగా దగా చేస్తూ రైతులను మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పాలకులు ఆలోచించి పండ్ల తోటల రైతులకు గిట్టుబాటు ధర కల్పిం చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి, నవంబరు 7, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటిలోని తన కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారులతో నియోజకవర్గ పరిధిలోని మండలాల వారీగా తాగునీటి సమస్యలపైన ఆయన సమీక్షించారు. రాయచోటి రూరల్ పరిధిలోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందని ఆ గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. వాటర్ గ్రిడ్ పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూ ఎస్ఈ ప్రసన్నకుమార్, డీఈలు శ్రీనివాసులురెడ్డి, అన్ని మండలాల ఏఈలు, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయ ప్రసాద్, సింగల్ విండో అధ్యక్షుడు ఎర్రమరెడ్డి, బీసీ నాయకుడు పాలెం రామచంద్ర, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# వార్డెన్ భర్తా.... మజాకా!

**ఖాజీపేట నవంబర్ 7, ప్రభాతవార్త**



ప్రాథమిక విద్య నుండే లక్షలాది రూపాయలు వెచ్చించి విద్యను కొనే ప్రస్తుత కాలంలో అంత సొమ్ము లేక ప్రభుత్వ పాఠశాలలో తన కూతురిని చేర్చి దగ్గరలో ఉన్న హాస్టల్‌లో చేర్చి తన కూతురుని ఉన్నత చదువులు చదివించాలను కున్న ఆ తల్లిదండ్రుల ఆశలపై నీళ్లు చల్లుతూ ఓ కామాంధుడు వార్డెన్ భర్త రూపంలో హింసి స్తున్న దారుణమైన ఘటన ఖాజీపేట మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గతకొద్ది కాలంగా సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం లో హాస్టల్ వార్డెన్ బుక్కే మంగమ్మ భర్త మూడే సుధాకర్ నాయక్ హాస్టల్ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిసు న్నాడు. ఈ విషయాన్ని విద్యార్థినులు ఎవరికి చెప్పుకోలేక అతను తమ వార్డెన్ భర్త కావడంతో చెప్పుకున్న ప్రయోజనం ఉండదని భయంతో ఓర్చుకుంటూ వస్తున్నారు. సుధాకర్ నాయక్ విద్యార్థినుల పట్ల నిత్యం అసభ్యకరంగా ప్రవర్తించడం, రాత్రి వేళల్లో నిద్ర లేపడం, వివిధ రకాల మాటలతో మానసికంగా ఇబ్బంది పెట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నాడని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. చివరకు మంగళవారం విద్యార్థినిలు అతని వేధింపులను తల్లిదం డ్రుల దృష్టికి తీసుకెళ్లగా వారు హాస్టల్ వద్దకు చేరు కోవ డంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి సుధాకర్ నాయక్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. విద్యార్థినిల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సుధాకర్ నాయక్ మీద ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఖాజీపేట ఎస్సై తెలిపారు. ఖాజీపేటలో ఉన్న హాస్టల్ల పై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది అనేది ప్రధాన ఆరోపణ. గతంలో సైతం హాస్టల్‌లో విద్యా ర్థులు కొట్టుకోవడం వార్డెన్ పర్యవేక్షణ లోపంతో విద్యార్థి మరణించిన సంఘటన సైతం జరిగింది. కొన్ని సంఘాల రాయభారంతో అసలు దోషులని వదిలేసి వేరే వారిని శిక్షిం చారనేది అందరికీ విదితమే. అప్పుడే హాస్టళ్లపైన సరైన పర్య వేక్షణ ఏర్పాటు చేసి ఉంటే ఇప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగేవి కాదన్నది ప్రజల అభిప్రాయం. అసలు బాలికల వసతి గృహంలోకి వార్డెన్ భర్తను ఎలా అనుమతిస్తారన్నాది విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి

– ఎమ్మెల్యే డా.సుధా

గోపవరం,నవంబర్ 7 ప్రభాతవార్త



క్రమశిక్షణతో కూడిన విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే డాక్టర్ సుదా అన్నారు.మండలంలోని పెద్దగోప వరంలో ఉన్న ఇంటర్మీ డియట్ విద్యార్దులకు స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేసారు.మాజీ జెడ్పిటీసీ రాచపూడి నాగభూషణం కుమారులు మున్సిపల్ వైస్ చైర్మెన్ సాయి కృష్ణ దిలీప్ గుప్తల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే సుదా మాట్లాడుతూ ప్రతి విద్యార్ది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.అదే విదంగా ప్రతి విద్యార్ది ఉత్తమమైన పౌరులుగా తయారై సమాజాభివృద్దికి తోడ్పడాలన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ రాజగోపాల్‌రెడ్డి అడా చైర్మెన్ గురుమోహన్, మల్లి కార్జునరెడ్డి, సుందర్‌రామిరెడ్డి, సరస్వతమ్మ శ్రీరాములు ఎద్దారెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఖరీఫ్ రైతులకు వరంగా మారిన వర్షం

గోపవరం,నవంబర్ 7 ప్రభాతవార్త;



మండల ఖరీఫ్ రైతులకు మంగ్లవారం కురిసిన వర్షం వరంగా మారింది. వర్షాబావంతో సాగునీరు లేక బోరుబావులల్లో భూగర్బ జలాలు అడుగంటిపోయి, సాగు చేసిన పైర్లు అన్నీ ఎండు దశకు చేరుకోన్నాయి.ప్రధానంగా వరి వేరుశనిగ నూగు మొక్కజొన్న పెసర లాంటి తదితర పైర్లను రైతులు సాగు చేసారు.ఈ ఏడాది సాగు కర్చు తలకు మించిన భారంగా మారింది.అప్పుల ఊబి లో కూరుకు పొతామనే ఆదోళనలో ఉన్న సమయంలో కొద్దిపాటి వర్షం కురి సింది. ఇప్పటికే కొన్ని గ్రామాలల్లో సాగు చేసిన పైర్లు ఎండి పోయాయి. అయితే ప్రస్తుతం కురిసిన వర్షం రైతుల పాలిట వరంగా మారిందని మండల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తూన్నారు. పది ఇరవై రోజుల తరువాత మరో మారు వరుణుడు కరిణించితే తాము ఏర్పాటు చేసిన పైర్లు అన్నీ కూడా గట్టు ఎక్కు తాయని రైతులు పేర్కొంటున్నారు.

### చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలని

## రమేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు

రాయచోటి, నవంబరు 7, ప్రభాతవార్త



మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయకేతనం ఎగురవేయాలని చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని రాయచోటి నియోజక వర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి మంగళవారం బెంగళూరు పట్టణం లోని దొడ్డ బానస్వాడి దేవస్థానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం లో రాయచోటి నియోజకవర్గం తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప రోడ్ల విస్త్రర్ణ, సుందరీకరణ

కడప వైద్యవిభాగం, నవంబరు 7, ప్రభాతవార్త

ప్రస్తుతం కడప నగరంలో రోడ్ల విస్తరణ పనులు జోరుగా జరుగుతున్నాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మునగా శ్రీనివాసరావు అన్నారు. ఈ విషయం అందరికీ తెలిసిందే అని నగర ప్రజలందరూ ఎన్ని ఇబ్బందులున్నా చక్కగా సహకరిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లా డుతూ చౌరస్తాలో డిజైన్ చేసిన సర్కిల్ నిర్మాణాలు చాలా వెడల్పు ఎత్తుగా నిర్మిస్తున్నారు. దీని వలన ఆ ప్రదేశాల్లో రోడ్ల న్నీ ఇరుకుగా అయిపోయి వాహన దారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అటు, ఇటు వచ్చే వాహనాలను గుర్తించలేకు న్నారు. గోకుల్ సర్కిల్‌లో, కృష్ణా సర్కిల్, గోకుల్ లాడ్జీవైపు తిరిగే ప్రాంతాలు మరీ ఇరుకుగా ఉన్నాయన్నారు. ప్రజలంతా ఈ విషయాన్ని తమలో తాము చర్చించుకుంటూ ఎవరికీ తెలియ పరచాలో అర్థంకాక సత మతమవుతున్నారు. సంబంధిత అధికారులు త్వరగా రోడ్ల సుందరీకరణ, విస్తరణ పూర్తి చేసి వాహనదారులకు, ప్రజల ఇబ్బందులు తొలగించాలని ఆయన కోరారు.

## 2వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, నవంబరు 7, ప్రభాతవార్త

కడప నగరంలోని 2వ డివిజన్‌లో మంగళవారం టీడీపీ నాయ కులు నక్కల శివరాం ఆధ్వ ర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డిలు తెలుసుకొని వారికి చంద్రబాబుతోనే భవిష్యత్తు అని వివరిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తిలక్‌నగర్‌లో అనేక సమస్యలతో బాధపడుతున్నారని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏపీ అభి వృద్ధి ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరాములును కలిసిన ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు

కడప వైద్యవిభాగం, నవంబరు 7, ప్రభాతవార్త

ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షులుగా నియ మితులైన గుండ్లకుంట శ్రీరాములు ను మంగళవారం ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు టి.వెంకటేశ్వరరావు పీఆర్‌వీ ప్రసాద్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంర్భంగా వారు గుండ్లకుంట శ్రీరాములును శాలువా, పూల మాల తో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ముదిరాజ్ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఇందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరు కావాలి

కడప కార్పొరేషన్, నవంబరు 7, ప్రభాతవార్త

కడప సైనిక్ నగర్ నందు ఇంటి స్థలం పొంది ఎలాంటి నిర్మాణం చేయని వారితో పాటు ఆ స్థలాన్ని రిజిష్టర్ చేయించుకోని మాజీ సైనికులు వచ్చే డిసెంబరు 4వ తేద ఉదయం 10 గంటలకు సైనిక్‌నగర్‌లో తలపెట్టిన సర్వసభ్య సమావేశానికి తమ రికార్డులతో తప్పక హాజరుకావాలని జిల్లా మాజీ సైనిక్ సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు జెడ్.ఫిలిప్ కోరారు. సోమవారం స్థానిక సైనిక్‌నగర్‌లోన వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికి సైనిక్‌నగర్‌లో స్థలం పొందని మాజీ సైనికులు కొత్తగా సంఘం నందు సభ్యత్వం తీసుకోదలచిన వారు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో దోపిడీ

కడప ఎడ్యుకేషన్, నవంబరు 7, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫీజు పేరుతో అధికంగా వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయలసీమ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ సహాయ సంచాలకులు మునీర్‌ఖాన్‌కు ఆర్ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆర్ఎం వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు పదో తరగతి ఫీజు రూ.125 కానీ రాయలసీమ జిల్లాలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఒక్కో విద్యార్థితో రూ.500 నుంచి రూ.1000 వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటర్నేషనల్, టెక్నో, ఈ టెక్నోల పేర్లు పెట్టుకొని వేలాది రూపాయలు వసూలు చేయడం అన్యాయ మన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నగర నాయకులు యూసుఫ్, సాదిక్, సమీర్, ఆషిఫ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం కమిటీ వేయాలి

కడప వైద్యవిభాగం, నవంబరు 7, ప్రభాతవార్త



సాగు చేసిన పంటలకు వర్షపాతం వల్ల ఎండు దశకు చేరుకుంటున్నాయని ఈ పరిస్థితు లను ప్రభుత్వం గమనించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కరవు మండలాలుగా ప్రకటించాలని కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మంగళవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సరాసరి వర్షపాతం జూన్ నుంచి అక్టోబరు వరకు మైనస్ 34 ఉన్నది. ప్రభుత్వం జీవో నంబరు 4 ద్వారా 103 మండలాలు మాత్రమే కరవు మండలాలుగా గుర్తించింది. వైఎస్ఆర్ జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల పంటలు ఎండిపోతున్నాయన్నారు. తక్షణమే జీవో నంబరు 4 రద్దు చేసి కడప జిల్లాలోని 36 మండలాలను కరవు మండలాలుగా గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగ, ఇతర అభివృద్ధి అంశాల మీద ఈ ఈనెల న ప్రొద్దుటూరులో ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ, నగర మహిళ అధ్యక్షులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## యునాని మెడికల్ అండ్ రీసెర్చ్ సెంటర్ స్థలం పరిశీలన

కడప వైద్యవిభాగం, నవంబరు 7, ప్రభాతవార్త



2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడపలోని రిమ్స్ వద్ద యునాని మెడికల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు కేటాయించిన 25 ఎకరాల స్థలాన్ని మంగళవారం ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ పరిశీలించారు. నగర ప్రముఖులు ఇఫ్తికార్ జమాల్, ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బుల్ తదితరులు దాదాపు 9 ఏళ్ల తరువాత కడప యునాని మెడికల్ రీసర్స్ సెంటర్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సంతోష దాయకమన్నారు. కడప జిల్లాలో కలెక్టరు చొరవ చూపి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నామన్నారు. యునాని మెడికల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సాధన లో తమ వంతు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కడప కమిషనర్ దృష్టికి రోడ్ల విస్తరణ సమస్యలు

– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత పఠాన్ హహ్మద్ అలీఖాన్

కడప వైద్యవిభాగం, నవంబరు 7, ప్రభాతవార్త



కడప నగరంలో చేపట్టిన రోడ్ల విస్తరణకు సంబంధించిన పలు సమస్యలను కడప కార్పొరేషన్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ దృష్టికి మంగళవారం ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్ తీసుకెళ్లారు. స్థానిక కాగితాలపెంట, నబీకోట ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన కమిషనర్‌తో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా రోడ్ల సమస్యను వివరించారు. అలాగే స్థానిక కాగితాలపెంటలో ఉన్న హజరత్ పీర్‌కు మురుషద్ సయ్యద్ రసూల్ షావలీ దర్గాకు అనుసంధానంగా ఉన్న రూమును తొలగించరాదని కోరారు. అనంతరం కమిషనర్ స్పందిస్తూ అన్ని చర్యలు చేపడు తున్నామని దర్గాకు సంబంధించిన రూంకు ప్రత్యామ్నాయంగా సమీపంలో రూం నిర్మిస్తున్నా మన్నారు. రోడ్ల సమస్యలు కూడా త్వరలో పరిష్కారమవుతాయన్నారు. అలీఖాన్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సమస్యలతో పాటు రోడ్ల విస్తరణకు సంబంధించిన పనులను పూర్తి చేసి బాధితులు, పేద ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో రవీంద్రనగర్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు హమీద్, సీపీఐ నగర సమితి సభ్యుడు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

జమ్మలమడుగు, నవంబరు 7, ప్రభాతవార్త

స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయంలో బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జమ్మలమడుగు ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు తమ సూచనలు సలహాలను 9959225788 నంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

## వైఎస్ఆర్ బీమా చెక్కు మంజూరు

జమ్మలమడుగు, నవంబరు 7, ప్రభాతవార్త



వైఎస్ఆర్ బీమా పథకంలో మరణించిన యజమాని కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10 వేలు నామినీకి మంగళవారం అందించడం జరిగింది. కోటా స్ట్రీట్ సచివాలయ పరిధిలోని నెహ్రూనగర్‌లోని గునిశెట్టి రామాంజనేయులు, మరణించడం వలన నామిని అయిన అతని భార్యకు తక్షణ సహాయంగా రూ.10 వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ సింగయ్య ఆధ్వర్యంలో ఈ చెక్కులను రామాంజనేయులు భార్యకు అందజేశారు.

## వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 7, ప్రభాతవార్త




విద్యార్థులను అసభ్య పదజాలంతో తిడుతూ నిత్యం వేధిస్తున్న ఖాజీపేట ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహ వార్డెన్ మంగమ్మను సస్పెండ్ చేయాలని ప్రొగ్రెసీస్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. ఖాజీపేట బాలికల వసతి గృహం వార్డెన్‌గా మంగమ్మ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ప్రతి రోజూ విద్యార్థులను అనరాని మాటలు అని మానసికంగా వేధిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మెనూ సక్రమంగా అమలు కాలేదని అడిగిని వారిని తినడానికి వచ్చావా.. చదవడానికి వచ్చావా అని విద్యార్థులను అంటోందని తెలిపారు. వార్డెన్ వేధింపులు భరించలేక చాలా మంది హాస్టల్ నుంచి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ మంగమ్మను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు సీపీ నాగేంద్ర, భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

## కడప జిల్లా ఓబీసీ మోర్చా కమిటీ ఏర్పాటు

కడప కార్పొరేషన్, నవంబరు 7, ప్రభాతవార్త



కడప జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఓబీసీ మోర్చా అధ్య క్షుడు ప్రభుకుమార్ ఓబీసీ మోర్చా కమిటీని ఏర్పాటు చేశారు. మంగళ వారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, గణేష్, బాలరాజు, నరసయ్య, హరికృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.రామకృష్ణ, ఎన్. నాగరాజు, కార్యదర్శులుగా సూర్య నారాయణ స్వామి, ఫిరోజ్‌రావు, వంశీ, సుమన్‌బాబు, పవన్ కుమార్, కోశాధికారిగా హర్ష, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా హరేంద్రనాథ్‌ను నియమించారు. అనంతరం ఓబీసీ మోర్చా కడప జిల్లా కార్యవర్గ సభ్యులుగా 12 మందిని ఆయన ప్రకటించారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వరద

ప్రొద్దుటూరు రూరల్ నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురంలో 7వ రోజు నిర్వహిం చిన బాబు శృతి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రవేశ పెట్టే పథకాల గురించి ప్రజలకు వివరించారు. జగన్ ప్రభుత్వం చేసే అరాచక పరిపాలనను తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పుల్లయ్య, మల్లెల భరత్ రెడ్డి, రబ్బా నరేష్, ద్వారక నాథ్ రెడ్డి, ధనుంజయ ఆచారి, పెందే కంటి ఆచారి, మార్తల వరప్రసాద్ రెడ్డి, పక్కిరా రెడ్డి, నరసింహ, భగత్ సింగ్ కాలనీ శంకర్, మార్తల వెంకట సుబ్బారెడ్డి, మార్తల రాఘవ రెడ్డి, ధనియాల ఈశ్వర్ రెడ్డి, ధనియాల రాఘవ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గోపవరం లక్ష్మణ్, రమణ, వెలవలి ప్రతాప్‌రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎఎస్ఆర్‌టి కళాశాలలో ఖోఖో సెలెక్షన్లు

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 7, ప్రభాతవార్త




స్థానిక శ్రీ సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు జేఎన్టీయు ఏ స్థాయిలో కో-కో క్రీడలు స్త్రీ పురుషులకు మంగళవారం సెలక్షన్స్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఇందులో ముఖ్య అతిథిగా సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జేఎన్టీయు నుండి డాక్టర్ జ్యోజిరెడ్డి హజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎస్సారైటీలో క్రీడల నిర్వహణ ఆనందకరమన్నారు. క్రీడల పట్ల పిల్లలు చూపు తున్న శ్రద్ధను మెచ్చుకున్నారు. జేఎన్టీయు పరిధిలో స్త్రీలకు కోకో మొదటి సారి ప్రవేశ పెట్టామని, అయినా స్త్రీలు ఎక్కువ మంది ఇందులో పాలోనడం హర్షనీయమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కుమార్ రెడ్డి, ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, పిడి లు అహమర్ బాష, చరణ్, నాగేంద్ర పాల్గొన్నారు. ఈ క్రీడలకు పర్యవేక్షకులుగా జడ్పీ హైస్కూల్ కొర్రపాడు మల్లిఖార్జున, థర్మల్ డిఎవి స్కూల్ నరేష్ నిర్వహించారు. జేఎన్టీయు పరిధిలో 200 మంది క్రీడాకారులు హజరవ్వగా, ఇందులో 15 మంది స్త్రీల జట్టు, చెన్నై లోని సెంట్రల్ యూనివర్సిటీలో, 15 మంది పురుషుల జట్టు యూనివర్సిటీ ఆఫ్ కాళిఘట్‌లో క్రీడలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## సమాజానికి ప్రాణసమానం ప్రజాస్వామ్యం, లౌకికతత్వం : జెవివి

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 7, ప్రభాతవార్త



సమాజానికి ప్రాణసమానం ప్రజాస్వామ్యం, లౌకికతత్వం అని ప్రొఫెసర్ చిన్న మునిస్వామి నాయుడు అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం శాస్త్రీయ దృక్పథ జాతీయ ప్రచార ప్రారం భ సమావేశం గౌతమ్ హైస్కూలు నందు జరిగింది. కార్యక్రమంలో చిన్న మునిస్వామి నాయుడు మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథ ప్రచారం భారతదేశం అంతటా నవంబర్ 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వతేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రచారంలో భాగంగా "ప్రజాస్వామ్యం కోసం సైన్స్ - లౌకికతత్వం కోసం సైన్స్" అనే అంశాలపై దేశవ్యాప్త ప్రచారం అనేక సైన్స్ సంస్థలు చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు మాట్లాడుతూ మనిషికి ప్రశ్నించడం, ఆలోచిం చడం అవసరం అని అన్నారు. శాస్త్రీయంగా మన జీవన విధానం ఉండాలని అందుకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. శాస్త్రీయ ధృక్పథం దేశంలో పరిఢవిల్లాలంటే ప్రజాస్వామ్యం, లౌకికతత్వం కాపాడ బడాలని పేర్కొన్నారు. అందుకోసం పౌరులందరూ పాటుపడాలని కోరారు. ఈ జాతీయ ప్రచారంలో భాగంగా కళాజాత, సైన్స్ ప్రదర్శనలు, పుస్తక ప్రదర్శనలు మొదలగు అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం సుధీర్, జిల్లా నాయకులు డా. మురు కూటి సూర్యనారాయణ రెడ్డి, నంగా రాజేష్, ఆశ్రిత్, భాస్కర్ రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త

నేడు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆంధ్ర ప్రాంతంలో విశాఖ ఉక్కు కోసం రాయలసీమలో కడప ఉక్కు నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ,రాష్ట్రవ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని విద్యా సంస్థల యాజమాన్యా లకు రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి, పిడిఎస్ఓ రాయలసీమ కన్వీనర్ కత్తి ఓబులేసులు ఒక ప్రకటనలో కోరారు. కడప ఉక్కు కోసం గత పది సంవత్సరాలుగా ఉద్యమాలు జరుగుతున్నాయని, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాని ఇప్పటి ముఖ్యమంత్రి జగన్ గాని కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని, ప్రస్తుత ప్రభుత్వం ఉత్త శంకుస్థాపనలు తప్ప ఎటువంటి చర్యలు లేవని, రాయలసీమలో నిరుద్యోగం ఎక్కువ అవుతున్నా పట్టించుకునే నాధుడే లేడని, ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని దీనిని పరిష్కరించి కడప ఉక్కు నిర్మాణాన్ని ఎలక్షన్ లోపు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈ బంద్ పాటిస్తున్నామని, రాబోవు తరాల కోసంమాత్రమె ఈ బంద్ అని, ప్రభుత్వ విద్యా సంస్థలు మరి ముఖ్యంగా బందులో పాల్గొని సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేసారు.

## ఉక్కు పరిశ్రమ పునాది రాళ్లకే పరిమితమా?

బద్వేలు అర్బన్ నవంబర్ 7, ప్రభాతవార్త



కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ లు పిలుపునిచ్చారు. మంగళవారం బద్వేల్ పట్టణంలో పలు విద్యాసంస్థలు అధినేత లకు యూనియన్ లీడర్లకు సర్కులర్స్ ఇచ్చి బందుకు సహకరించాలని బందును విజయవంతం చేయాలని వారిని కోరా రు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ..... ఇంకా ఎన్నేళ్లని రాయల సీమను కరువు సీమని చెప్పుకుందాం. ఎన్నాళ్ళని ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వలసలు వెళదాం. పాకుల నిర్లక్ష్యానికి బలి అవుతూనె ఉందా నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని చట్టం చేశారుకదా ఎందుకు నిర్మించలేదు అని ప్రశ్నించారు ఇప్పటికి ఉక్కు పరిశ్రమకు ముగ్గురు ముఖ్య మంత్రులు మూడు శంకుస్థాపనలు, నాలుగు పునాదిరాళ్ళు వేశారే తప్ప కనీసం 300 కోట్ల రూపాయలు కూడా నిధులు కేటాయించకుండా ఉక్కు పరిశ్రమ ఎలా నిర్మాణమవుతుందన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని దండు కట్టి మోసం చేస్తున్న పాలకులపై దండ యాత్ర చేయాల్సిన అవసరం ఏర్పడింది. మన హక్కుల కోసం పోరాడే సాధించుకుందాం. విద్యాసంస్థల బంద్ జయప్రదం చేద్దాం అని నిన దించారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ. బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, పట్టణనాయకులు యువరాజ్, రోషన్, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మొదటి బహుమతి కైవసం చేసుకున్న ఆర్.కె.బుల్స్

మైదుకూరు నవంబర్ 7, ప్రభాతవార్త



మైదుకూరు మండలం ధరణి తిమ్మాయపల్లి గ్రామంలోని శ్రీ దిగంబర అవధూత కొండయ్య స్వామి 42వ జన్మదిన వేడుకల సంధర్భంగా వృషభ రాజులచే రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు మూడవ రోజు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బండ లాగుడు పోటీలల్లో సీనియర్స్ విభాగం విజేతలుగా ఆర్కే బుల్స్ అత్తోట శిరీష చౌదరీ శివకృష్ణ చౌదరి వేటపాలెం గ్రామం, బాపట్ల జిల్లా(లయన్ సింహ)2600 అడుగులు లాగి మొదటి బ్రహుమతి 1,58,118 రూపాయలు సాదించారు. ఉప్పరీ సుందరప్ప, పందికోన గ్రామం కర్నూల్ జిల్లా (బ్లాక్ టైగర్ భగీరథ) 2496.10అడుగులు లాగి 2వ స్థానంలో నిలిచి 1,08,118 రూపాయలు సాధించారు, ఎస్ ఎస్ బుల్స్ వెంకటసుధాకర్ అనంతవరం గ్రామం బాపట్ల జిల్లా 2402.8 అడుగులు లాగి మూడవ స్థానంలో నిలిచి 75,118 రూపాయలు సాధించారు, వాడు మంగలి నాగయ్య పి.ఆర్.పల్లె గ్రామం, నంద్యాల జిల్లా 2271.7అడుగులు లాగి నాల్గవ స్థానంలో నిలిచి 50,118 రూపాయలు సాధించారు, ద్వార్శల గురివిరెడ్డి కాలనీ, కడప జిల్లా (మాన్సర్ టైగర్) 2270.10అడుగులు లాగి ఐదవ స్థానంలో నిలిచి 25,118 రూపాయలు సాధించారు. బుధవారం నాల్గవరోజు ఓల్డ్ కేటగిరికి సంబంధించిన బందెద్దుల పోటీలు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు.

## 9వ తేదీ నుంచి పల్లెకు పోదాం

ఎంపిడిఒ రమణారెడ్డి

మైదుకూరు నవంబర్ 7, ప్రభాతవార్త

మైదుకూరు మండల సచివాలయాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ గురించి పల్లెకు పోదాం కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణారెడ్డి తెలిపారు. తొమ్మిదో తేదీ నుండి 23వ తేదీ వరకు అన్నలూరు, ఆదిరెడ్డి పల్లి, మిట్టమానుపల్లి, ఎన్.ఏర్రబల్లి, నంద్యాలంపేట-1, నంద్యాలంపేట-2, వనిపెంట, శివపురం, తువ్వపల్లి విశ్వనాధపురం గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్య క్రమమునకు గ్రామ లేదా వార్డు సచివాలయాల పరిధిలోని అన్ని శాఖల వారికి అవగాహన కార్యక్రమమును నిర్వహించడం జరిగినదని షెడ్యూల్ ప్రకారము నిర్వహించుటకు నోడల్ ఆఫీసర్లు తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. మండలములో ప్రదర్శన బోర్డుల పరిశీలన కార్యక్రమం విజయవంతముగా నిర్వహించుటలోనూ ప్రభుత్వం వారికి అందజేయవలసిన నివేదికలో మానిటరింగ్ పూర్తిస్థాయిలో నిర్వహించవలసినదిగా పిఆర్‌ఆర్‌డి విస్తరణ అధికారికి సూచించడమైనదని తెలిపారు.

## అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు

మైదుకూరు నవంబర్ 7, ప్రభాతవార్త

మైదుకూరు పట్టణం పరిసర మండలాల భక్తుల సౌకర్యార్థం పవిత్ర కార్తీక మాసం సందర్భంగా విశిష్ట శైవ క్షేత్రమైన అరుణాచలంలోని అరుణాచలేశ్వరుని పవిత్ర కార్తీక సోమవారము దర్శించుటకు వీలుగా ఈనెల 19వ తేదీ, 26వ తేదీ డిసెంబర్ 3వ తేదీ 10వతేదీ (ఆదివారం)లలో ఉదయం 6గంటలనుండి (కాణిపాకం, వేలూరు, స్వర్ణ దేవాలయం అరుణాచలంకు ప్యాకేజీ టూర్) అదేరోజు సాయంత్రం 6గం'లకు అరుణాచలంనకు మైదుకూరు డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయడమైనదని డిపో మేనేజర్ కె. శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 6గంటల బస్సుకు రాను పోను సర్వీస్ చార్జిలతో కలిపి టికెట్ ధర 1400/రూపాయలుగాను, సాయంత్రం 6గంటల సూపర్ లగ్జరీ బస్సుకు రాను పోను టిక్కెట్ ధర 1110/- రూపాయలుగా తెలియజేశారు.

## ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయండి : సిపియం

మైదుకూరు నవంబర్ 7, ప్రభాతవార్త



దేశంలో రాష్ట్రంలో బిజెపి వైసిపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ అసమానతలు లేని అభివృద్ది కావాలి అంటూ లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న బస్సుయాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో జరుగుతుందని బస్సు యాత్ర ముగింపు బహిరంగ సభ ఈనెల 15న విజయవాడలో జరగ నున్నదని ఈ బహిరంగ సభకు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ కోరారు. మంగళవారం మైదుకూరులోని సుందరయ్య నగర్ నందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభ గోడ పత్రాలు, స్టిక్కర్లు, కరపత్రాలు, విడుదల చేశారు అనంతరం శివకుమార్ మాట్లాడుతూ బహిరంగ సభ కార్యక్రమానికి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బివి రాఘవులు హాజరు కానున్నరని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి ఎస్ఎం షరీఫ్ మండల కమిటీ సభ్యులు గురవయ్య, ఓబయ్య, నాయకులు పోలయ్య బాలరాజు, సుధాకర్, ఇమామ్ లక్ష్మీదేవి మేరీ,రాహుల్, పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ మరిన్ని మెరుగైన సేవలు

డిఎం మల్లికార్జునరెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ప్రజల సౌక ర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ మరింత మెరుగైన సేవలు అందిస్తోందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు డిపో మేనేజర్ ఏ మల్లికార్జున రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నిర్వహించిన డైల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి నెల డైల్ యువర్ డిఎం కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ కార్య క్రమంలో ప్రజలు లేవనెత్తిన సమస్య లను దాదాపు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మంగళవారం జరిగిన డయల్ యువర్ డిఎం కార్య క్రమంలో ప్రొద్దుటూరు నుండి దువ్వూరుకు బస్సు నడపాలని, ప్రొద్దుటూరు పట్టణంలోని రామేశ్వరం వరకు బస్సులు కొనసాగించాలని కడప నుండి తిరుపతి వరకు ఎలక్ట్రికల్ ఏసి బస్సు ను ప్రొద్దుటూరు వరకు పొడిగించాలని తన దృష్టికి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్రంలో 1500 బస్సులు కొనుగోలు చేస్తోందని ప్రొద్దుటూరు డిపోకు కూడా కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉందన్నారు దానితో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. కార్గో పార్సల్ వ్యవస్థ ద్వారా తక్కువ ధరలకే 10 కిలోమీటర్ల లోపుగా ఉన్న ప్రాంతాలకు డోర్ డెలివరీ ప్రారంభించామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 11న రాణి తిరుమలదేవి కాలేజీలో మెగా జాబ్ మేళా

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 7, ప్రభాతవార్త

స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 11వ తేదీ శనివారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. క్యూఏ, క్యూసి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లలో ఉద్యోగాలకై బిఎస్సీ కెమిస్ట్రీ, బికాం, బిఏ, ఎమ్మెసీ, బి ఫార్మసీ, ఐటీఐ ఫిట్టర్, మెకానికల్ విభాగాలలో 2020, 2021, 22, 23 పాసైన వారు అర్హులని వివరించారు. కావున ఆసక్తి, అర్హత కలిగిన వారు కళాశాల ప్రాంగణంలో 11వ తేదీ 9.30 గంటలకు ఆన్లైన్ పరీక్ష లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తొందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని మిషన్ కాంపౌండు జేసిఎం కమ్యూనిటి హాలు నందు జిల్లా స్థాయి వై ఎస్ఆర్ రైతు బరోసా, పిఎం కిసాన్ 5వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 2,57లక్షల మంది రైతుల రూ. 83.73కోట్లు ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. రైతులు వ్యవసాయ సాగులో ఎలాంటి అప్పు చేయకుండా ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు ఐదు విడతలుగా రైతు బరోసా ద్వారా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఒక్కో రైతుకు ఐదవ విడత కింద రూ. 4వేలు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం అందజేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగాన రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల చేయూతనిస్తొందన్నారు. సబ్సిడితో వ్యవసాయ యంత్రాలను కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం రైతులకు మెగా చెక్‌ను అందజేసి శుబాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయఅధికారిచంద్రానాయక్, ఆర్డీఓ ఎంఎస్. మురళి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రవీంద్రబాబు, ఎంపిపిలు రెడ్డమ్మ, నరసింహులు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి రమణారెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ కత్తిరాజ, క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ సర్పంచ్ దండు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటరమణ, ఏడి దీక్షాకుమారి, ఏఓ నాగేంద్రప్రసాద్, అన్ని మండలాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి సోషలిజమే శరణ్యం

సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :



ప్రపంచ మానవాళికి సోషలిజమే శరణ్య మంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్. నరసింహులు తెలిపారు. మంగళవారం సిపిఐ మదనపల్లె నియోజకవర్గ సమితి ఆద్వర్యంలో సోషలిస్టు విప్లవ దినోత్సవ వేడుకలు ఎస్టీయూ కార్యా లయంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కార్యదర్శిమాట్లాడుతూ సోషలిస్టువిప్లవం విజయ వంతం ప్రపంచ కార్మిక వర్గానికి ఓ వైలురాయిగా నిలిచిందన్నారు. పెట్టుబడిదారి సమాజం మార్పు సోషలిస్టు సమాజం ఏర్పాటు అనివార్యం అన్నారు. కార్పోరేట్ సమాజం కేవలం ధనవంతుల సంపద పెంచడానికే పనిచేస్తొందన్నారు. సమానత్వ సాధన కోసం రష్యన్ సోషలిస్టు రాజ్యం పనిచేస్తొందన్నారు. నేడు ప్రపంచంలో జరుగుతున్న యుద్దాలన్నీ పెట్టుబడి దారి దేశాలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార వర్గానికి ప్రయోజనాలకోసంతప్పాప దేశప్రజలకు ఉపయోగపడదన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. మురళి, కార్యవర్గ సభ్యులు దేవా, తిరుమల, సూరి, రెడ్డి, శోభ, పట్టణ నాయకులు రెడ్డప్ప, అరవింద్, ఇంద్రాణిలు పాల్గొన్నారు.

## అభయ లయన్స్‌క్లబ్‌చే ఉచిత వైద్యపరీక్షలు

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :



పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లో అభయ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఉచిత షుగర్‌వ్యాధీ పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మందికిపైగావ్యాధిపరీక్షలునిర్వ హించారు. ప్రతినెల మొదటిమంగళవారం షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహిం చనున్నట్లు అభయ లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. వీరు చేస్తున్న ఉచిత వైద్యపరీక్షల పట్ల పలువురు అభినందించారు. అంతే కాకుండా పలు సేవా కార్యక్రమాలు కూడా అభయ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరం తరంగా చేస్తుంటారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు సుబ్బారెడ్డి, సెక్రటరీ కరుణాకర్‌రెడ్డి, కువైట్ మాధవరెడ్డి, సర్వీస్ ఛైర్మెన్‌సాయిశేఖర్‌రెడ్డి, సభ్యులుదేశాయ్ జయదేవరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు జగనన్న ఆరోగ్య సురక్షపై ర్యాలీ

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :

పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించనున్నట్లు కమీషనర్ ప్రమీల తెలిపారు. ఇప్పటికే పట్టణంలోని 35వార్డుల్లో గతనెల 15నుంచి జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటింటా సర్వే నిర్వహించి వైద్యక్యాంపుల ద్వారా ప్రజలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ర్యాలీలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శరవేగంగా రోడ్డు విస్తరణ పనులు

మదనపల్లె, నవంబర్ 7 ప్రభాతవార్త :



మదనపల్లె-మొలకలచెరువువరకుజరుగుతున్న జాతీయ రహదారి ఎన్‌హెచ్-42 విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి చొరవతో 41కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులకుగానూ రూ. 332కోట్లు మంజూరు చేయడం జరిగింది. రోడ్డు విస్తరణలో భాగంగా భూమి, నివాసాలు కోల్పోయిన వారికి పరిహారం నిధులు కూడా పూర్తిగా జమ చేయడం జరిగింది. మొలకలచెరువు, బురకాయలకోట, అంగళ్ళు వద్ద బైపాస్‌రోడ్డు పనులు సైతం శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న రోడ్ల విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రోడ్లుకు ఇరువైపులా కాలువపనులు కూడా వేగంగా చేస్తున్నారు. రోడ్డు విస్తరణకు అనుగుణంగా విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేస్తున్నారు. అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న ప్రమాదకర మలుపును కూడా నేరుగా చేసి పనులు చేస్తున్నారు. త్వరలోనే పనులు పూర్తి కానున్నట్లు ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు.

## లోక్ అదాలత్‌చే మద్యం కేసులు పరిష్కారం

ములకలచెరువు, నవంబర్ 7 ప్రభాతవార్త :

లోక్ అదాలత్ ద్వారా మద్యం కేసులుపరిష్కారానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఎస్ఈబి సిఐ మల్లిక తెలిపారు. కర్నాటక మద్యం పది లీటర్ల కంటే తక్కువ పట్టుబడిన వారు, మద్యం ధరకు ఐదురెట్టు ఎక్కువ అపరాదరుసుం చెల్లిం చాలన్నారు. ఆంధ్రామద్యం పట్టుబడితే మూడురెట్లు అధికఅపరాధ రుసుం చెల్లించి కేసును మాఫీ చేసుకోవచ్చునన్నారు. మొదటి సారి అక్రమ మద్యంతో పట్టుబడిన వారికి లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు.

## నిబంధనల మేరకు టపాసుల దుకాణాలు ఏర్పాటు

ములకలచెరువు, నవంబర్ 7 ప్రభాతవార్త :

ములకలచెరువు అగ్నిమాపక కేంద్రం పరిధిలో టపాసులు దుకాణాలను దరఖాస్తు చేసుకొన్న వారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల పాటించాలని అగ్నిమాపక కేంద్రం ఇన్‌చార్జ్ అధికారి శివప్ప తెలిపారు. ములకలచెరువులో బాణసంచా విక్రయాల కోసం 24 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అధికారులు నిర్ణయించిన స్థలాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకొన్న చోట నీరు తదితర సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలనిసూచించారు. నిబంధనలకు విరుద్దంగా ఎవరైనా దుకాణాలు నిర్వహిస్తే సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## తగ్గిన టమోటా దిగుమతి

ములకలచెరువు, నవంబర్ 7 ప్రభాతవార్త :



ములకలచెరువుకుటమోటా మార్కెట్‌కు రోజు రోజుకు టమోటా దిగుమతి తగ్గుతోంది. గత 15రోజుల క్రితం మొలకల చెరువు మార్కెట్ నుంచి బయట రాష్ట్రాలకు 40లారీలకు పైగా ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం మార్కెట్‌కు కాయలు తగ్గడంతో 20లారీలు వరకు బయట రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ధరలు పెరుగుతుండడంతో మార్కెట్‌కు కాయలు రావడం లేదు. మొలకలచెరువు మార్కెట్‌లో 30కిల్లో బాక్స్ ధర రూ. 720, రెండో రకం రూ. 500లు పలికాయి. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ తగ్గింది. స్థానిక మార్కెట్ నుంచి ప్రస్తుతం కోల్‌కత్తా, తమిళనాడులకు ఎగుమతి అవుతున్నాయి.

## భార్యపై హత్యాయత్నం

మదనపల్లెక్రైం, నవంబర్ 7 ప్రభాతవార్త :



కుటుంబ గొడవల్లో భాగంగా ఆవేశానికి గురై భార్య గొంతుకోసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం మదన పల్లెలో చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలి లావున్నాయి. మదనపల్లె రూరల్ మండలంపోతబోలుకుచెందిన దనుంజయ నాటు వైద్యుడు, ఇతని భార్య గౌతమి(30) కూలి పనులు చేస్తుండేది. ఈ నేపథ్యంలో వీరి మద్య కుటుంబ గొడవలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళశారం ఇద్దరూ గొడవపడ్డారు. మాటామాటా పెరిగి ఆవేశానికి గురైన ధనుంజయకత్తితో భార్య గొంతుకోసి హత్యాయత్నానికిపాల్పడ్డాడు. ఇదిగమనించినస్థానికులు 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. గౌతమీ పరిస్తితి విషమంగా మారడంతో తిరుపతికి రెఫర్ చేశారు. ధనుంజయ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

రామసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త :



బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత పేర్కొన్నారు. మంగళవారంఈ సందర్భంగా వెలుగు కార్యాలయంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. తల్లిదండ్రులు పిల్లలకు 18ఏళ్ళుపూర్తి అయినతరువాత వివాహాలు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి తహశీల్దార్ శ్రీనివాసులు, ఈఓఆర్‌డి సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ హేమలత, ఎంఈఓ ఆంజనేయులు-2, ఏపిఎం సుబ్రమణ్యం, అంగన్‌వాడీ, సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మ, పోలీస్ అధికారిని శాంతమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## గంగమ్మకు పూజలు

రామసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ బసవన్న కట్టలోవెలసిన బోయకొండ గంగమ్మ మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవార్లకుబోయ కొండ, గంగమ్మ, నల్లవీర గంగమ్మలకు పూజారి వెంకటరమణరెడ్డిఅభిషేకాలుఅర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పూజారితో పాటు భక్తులు పాల్గొన్నారు.

## మస్తాన్ ఖాదర్‌వల్లీ దర్గాలో ఉరుసు

రామసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త :



మండలంలోని దిగువపేట సమీపాన దివానే మస్తాన్ ఖాదర్‌వల్లీ దర్గాలో ఉరుసుఉత్సవాలునిర్వహించారు. సోమవారం రాత్రి ప్రత్యే కంగా పూలతో అలంకరించి విద్యుత్ దీపాలతో అలంకరించి, సోమవారం రాత్రి గంధ మహోత్సవాన్ని నిర్వహించారు. ఖవ్వాలి పాటలు నిర్వమించారు. ఈ కార్యక్రమంలో రియాజ్‌బాషా, ఖాదర్‌బాషా, కొలార్‌మున్నా, మునిర్బాబాషా, బాబాజాన్, రసూల్‌బాషా, రహంతుల్లా, ఫయాజ్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గోల్డన్‌వ్యాలీలో స్కిల్స్ కాలేజ్ ప్రారంభం

నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

కురబలకోట, నవంబర్ 7 ప్రభాతవార్త :



అంగళ్ళుకుసమీపంలోని గోల్టన్‌వ్యాలీ కళాశాలలో స్కిల్స్ కాలేజీని ప్రారంభించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కాలేజీలో నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారని కళాశాల కరస్పాండెంట్ ఎన్‌వి. రమణారెడ్డి, తెలిపారు. ఈ కళశాలను కడప టిటిడిసి సెంటర్ నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిఆర్‌డిఏ పిడి ఆనందనాయక్, జిల్లా స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగయ్య, అపస్మా రాష్ట్ర సలహాదారుడు వెంకటరామిరెడ్డిలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులు నైపుణ్యాభివృద్ధి ద్వారా శిక్షణ పొంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేందుకు అవకాశం కలదని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కాలేజ్‌లోశిక్షణ ద్వారా క్లడ్ విభాగంలో సాఫ్ట్‌వేర్ రంగానికి సంబంధించిన శిక్షణ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా పొందేందుకు అస్కారం ఉంటుందని కళాశాల ఛైర్మెన్ రమణారెడ్డి తెలిపారు.

## విద్యార్థులు జపాన్ బాషాపై ఆసక్తి చూపాలి



కురబలకోట, నవంబర్ 7 ప్రభాతవార్త :

ఇంజనీరింగ్ విద్యార్థులు జపనీస్ బాషపై ఆసక్తి కనపరచాలని గెస్ట్ లెక్చరర్ జపనీస్ ప్రొపెసర్ నిర్మల్ ఎప్రాయిమ్ అన్నారు. మంగళవారం మిట్స్ కళాశాలలో విదేశీభాష వైపు ప్రాముఖ్యతపై గెస్ట్ లెక్చరర్‌నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జపనీస్ బాషా నేర్చుకోవడం వల్ల ఇంజనీరింగ్ విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. అధునాతన, సాంకేతిక, ఇంజనీరింగ్ పరిశ్రమలకు జపాన్ ప్రసిద్ది చెందిందని విద్యార్థులు అక్కడ చదువుకోవడానికి టెక్నాలజీ కంపెనీలు గ్లోబుల్ లింకును కలిగి ఉన్నాయిన ఆయన తెలిపారు. జపాన్ సాంకేతిక ఆవిష్కరణకు కేంద్రంగా ఉందని విద్యార్థులు జపనీస్ బాషను చేర్చుకోవడంమంచిదన్నారు. సాంస్కృతిక అనుభవాలకు, వారి పరిదులను విస్తరించుకోవడానికి మంచి అవకాశం అన్నారు. ఈకార్యక్రమంలో విభాగాదిపతి అతహర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు గాయాలు

రామసముద్రం, నవంబర్ 7 ప్రభాతవార్త :



రామసముద్రం నుంచి పుంగనూరు రోడ్డు మార్గంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి భర్యాభక్తలకు గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. మండలంలోని దిగువపేటకు చెందిన భార్యభర్తలు షామీర్, మున్నీ సొంత పనుల కోసం పుంగనూరు వెళ్లి తిరిగి వస్తుండగా దిన్నిపల్లె సమీపంలోని ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో షామీర్‌కు తీవ్ర గాయాలు, మున్నీకి స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో గమనించిన స్థానికులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. షామీర్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బీటి కళాశాలను సందర్శించిన అడిషనల్ డీజీ

మదనపల్లెక్రైం, నవంబర్ 7 ప్రభాతవార్త :



ప్రముఖ చారిత్రాత్మకమైన బీటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం అడిషనల్ డీజీ మాదిరెడ్డిప్రతాప్‌రెడ్డి సందర్శించారు. కళాశాలలోని గ్రంధాలయం, ప్రధాన కార్యాలయం, రవీంద్రనాథ్ ఠాగూర్ విగ్రహం, కాటేజిని పరిశీలించారు. కాటేజీలోని ఠాగూర్ చిత్రపటాలు, జనగనమణ అనువాదం పత్రులు చూశారు. తాను సందర్శించినట్లు విజిటర్స్ పుస్తకంలో సంతకం చేశారు. కాలేజి గురించి ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి వివరించారు. కాలేజి సర్వీస్ కమీషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రేమచంద్రారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి కళాశాల యూనివర్శిటిగా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలేజి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఆయన వెంట కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వెంకటశివారెడ్డి, ఎస్ఐ హరిహరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వడ్డెర్ల సభను విజయవంతం చేయండి

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః



నేడు జరగనున్న వడ్డెర్ల సభను విజయవంతం చేయాలని ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, వైర్‌హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ నాగరాజమ్మ అన్నారు మంగళవాం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 10.00 గంటలకు జరగబోవు వడ్డెరల సభను అందరూ హాజరై విజయవతం చేయాలనికోరారు. పీలేరు నియోజకవర్గంలోని వడ్డెర జాతి బిడ్డలను కే.వి. పల్లె మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, పీలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, హౌసింగ్ డైరెక్టర్ నాగరాజమ్మ, రామకష్ణ బీసీ నాయకుడు బాలరాజు, ఎంపీటీసీ ఈశ్వరయ్య, నాగేశ్వర, హరిప్రసాద్, గడ్డం రెడ్డెప్పరెడ్డి, గడపకు తిరిగి ఆహ్వానించటంజరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగామనరాష్ట్రమంత్రి వర్యులు పెద్దిరెడ్డిరామ చంద్రారెడ్డి, రాజంపేటఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి,, పీలేరునియోజక వర్గంశాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాధరెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని కావున వడ్డెర చైతన్య సభకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ జిల్లా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, హరిబాబు, శివ,. సాయికుమార్ పాల్గొన్నారు.

## నిబందనలకు అనుగుణంగా దుకాణాలు నిర్వహించాలి

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః



పీలేరు పట్టణంలో టపాసుల దుకాణదారులు నిబంధనలకు అను గుణంగా దుకాణాలు నిర్వహించాలని తహశీల్దారు ధనుంజయలు, సీఐ మోహన్‌రెడ్డిమంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో టపాకాయల దుకాణ దారులతో సమావేశం నిర్వహించారు. దుకాణాలను ఎల్ ఆకారంలో ఉంచాలన్నారు. షాపుకు షాపుకు మద్య దూరం, షాపుల వద్ద నీరు, ఇసుక, అగ్నిమాపక వాహనం తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యుత్ అధికారుల నిబంధనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం అధికారి, డి.టి. సుబ్రమణ్యం, పంచాయతీ ఈఓ, బోడుమల్లువారిపల్లె సెక్రటరీ హరినాధనాయుడు, దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః



వాల్మీకిపురం పట్టణం నాయక్‌వీధిలో ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టరు అబ్దుల్ కలీమ్ మైనారిటీ నాయకులు ఇలియాజ్, సైపుల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌కు విన్నవించారు. మంగళవారం రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయంలో కలిసి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి లేఖను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడుతూ స్థానిక నాయక్ వీధి ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈపాఠశాలలో నలుగురు ఉపాద్యాయులు పనిచేస్తుండగా పని సర్దుబాటు ప్రక్రియలో ఇద్దరు ఉపాధ్యాయులను బదిలీచేశారని దీంతో ముస్లీం మైనారిటీలకు చెందిన పిల్లలు చదివే పాఠశాలలో తరగతులు నిర్వహణ ఇబ్బందికరంగా మారుతందని వివరించారు. ఈనేపథ్యంలో పని సర్దుబాటు ప్రక్రియలో ఈపాఠశాల నుంచి బదిలీ చేసినఉపాధ్యాయుల బదిలీని నిలిపివేయాలని విన్నవించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తంకు కూడా వినతిపత్రాన్ని అందజేశారు. ఈపాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడిని కూడా నియమించాలని కోరారు. ఈసమస్యపై కలెక్టర్, డీఈఓ సానుకూలంగా స్పందించారు.

## సూపర్ ఎక్సలెన్సీ జోన్‌ఛైర్‌పర్సన్ అవార్డు అందుకున్న జయచంద్ర

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః

పీలేరుకు చెందిన పామిడి జయచంద్ర, డిస్ట్రిక్ట వి211ఏ గవర్నర్ విలవలూరి వెంకటేష్‌బాబు చేతుల ద్వారా సూపర్ ఎక్సలెన్సీ జోన్ ఛైర్మన్ పర్సన్ అవార్డును అందుకున్నారు. సోమవారం మదనపల్లె శ్రీరామ తులసమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఈఅవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా జయచంద్ర మాట్లాడుతూ అవార్డుకు సహకరించిన జోన్ పరిధిలోని క్లబ్ పీఎస్‌టీకు ప్రతి వాసవియాన్కు తనకు ప్రోత్సహించినటువంటి శ్రేయోభిలాషులకు ప్రత్యేక తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు అయితా శ్రీరాములు, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ఎలక్షన్ ఆఫీసర్ అయినటువంటి ఇస్సా నాగలక్ష్మీ పలువురు ఇంటర్నేషనల్ వాసవిక్లబ్ ఆఫీసర్లు, 23 క్లబ్స్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరీ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## శిశు రక్షణ దినోత్సవం..

కడప లీగల్, నవంబరు 7, ప్రభాతవార్త:

కడప నగరం కొండాయపల్లెలో ఉన్న శిశు గృహం, మోడల్ అంగన్‌వాడీ ఫ్రీ స్కూలును మరియు రిమ్స్ ఆవరణలో ఉన్న నవజాతా శిశు వార్డులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో శిశు దినోత్సవాన్ని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్‌కుమార్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు రక్షణ దినోత్సవం ప్రాముఖ్యతను తెలిపారు. శువువుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సకాలంలో వ్యాక్సినేషన్లు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పారా లీగల్ వాలంటరీలు దశరథరామిరెడ్డి, దొరబాబు, తల్లి దండ్రులు, నవజాత శిశువులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో ఘనంగా దసరా వేడుకలు

కలికిరి, నవంబరు 7, ప్రభాతవార్త:



కలికిరి పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఎస్సై ఎస్. కె. రహీముల్లా ఆధ్వర్యంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు ఆవరణలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేష్‌కుమార్ అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను ప్రజలకు, సిబ్బందికి అందజేశారు. దీంతో స్టేషన్‌లో దసరా వేడుక లు ఘనంగా జరిగాయి. వేడుకలలో ఏఎస్సై మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబు ళ్లు రాజేంద్రప్రసాద్, కొండప్ప, మనోహర్, రఫీ, స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబు ల్ రాధాకృష్ణ, కానిస్టేబుళ్లు రాజా, మునిరత్నం, రాజేష్‌రెడ్డి, శివ, అమర్‌నాథ్, వెంకటసిద్దులు, గాయత్రి, తేజవతి, అర్చకులు రామచంద్రశాస్త్రిలు పాల్గొన్నారు.

## చిన్నరంగాపురంలో బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ

పులివెందుల, నవంబర్ 7, ప్రభాతవార్త ః



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరంగాపురంలో మంగళవారం బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, గ్రామస్థులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్టాలను తెలుసుకున్నారు. వైకాపా రాక్షస పాలన గురించి ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో జరగబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగనన్న పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పల్లె మద్దూరి వెంకటరామిరెడ్డి, తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, వెంకట శివారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసింవలి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, తూగుట్ల సిద్దారెడ్డి, కొమెర నాగరాజు, రంగాపురం నాయకులు సుబ్బారెడ్డి, కత్తి సుబ్బారెడ్డి, సంజీవ్, కల్యాణ్, టైలర్ రౌఫ్, ఉమర్, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

## నిరుపేద రోగులకు వైద్యం అందించడమే లక్ష్యం

– మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య

తంబళ్లపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:



ప్రతి నిరుపేద రోగికి మనస్ఫూర్తిగా వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేద్దామని వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తామని మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఆసుపత్రిలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ఎక్కడ చూసినా వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియా, డెంగీ వ్యాధులు ప్రభలుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి నిరుపేద రోగికి సకాలంలో వైద్యం అందించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని హెచ్చరించారు. ప్రతి నిరుపేదకు ఖరీదైన వైద్యం అందాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆకాంక్షించారని ప్రతి ఒక్కరికి వైద్యం అందాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రిచార్ట్, విక్రాంత్‌రెడ్డి, కృప, తేజస్వి, సుమలత, హెడ్‌నర్స్ గ్లోరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై స్పందించిన అధికారులు

కలికిరి, నవంబరు 7, ప్రభాతవార్త:



మండలంలోని పత్తేగడ పంచాయతీ బాలయ్యకుంట, వడ్డెపల్లెలో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని వచ్చిన స్పందన ఫిర్యాదుపై మంగళవారం అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగయ్య, ఈవోఆర్డీ పరశురాం బాలయ్యకుంట, వడ్డెపల్లెను సందర్శించారు. ఇప్పటికే డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో ఎక్కడ కాలువలు నిర్మించాలనే అంశంపై ఎంపీడీవో గ్రామంలో పర్యటించి కాలువ నర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకొన్నారు. దీంతో స్పందనలో వచ్చిన ఫిర్యాదుకు పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హిమబిందు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత సైనికుడు మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

రామాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:



మండలంలోని నల్లగుట్టపల్లెకు చెందిన విశ్రాంత సైనికుడు సూరం రామచంద్రారెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. స్థానిక నాయకులతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం ఉదయం రామచంద్రారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కె. విశ్వనాథరెడ్డి, జడ్పీటీసీ వెంకటరమణ, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః

ప్రాథమిక ఆరోగ్యసేవల్లో క్యాన్సర్ వ్యాధి నిర్వహణ చర్యలు ఒక భాగంగ అన్నారు. మంగళవారం తలపుల పీహెచ్‌సీలో జాతీయ క్యాన్సర్ అవగామన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ కార్యక్రమం డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఆశ కార్యకర్తలచే నిర్వహించారు. పల్లెల్లో అందరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని త్వరగా గుర్తిస్తే నివారణకై మంచి ఫలితాలు ఉంటాయని లేనిచో వ్యక్తి వ్యాదుల బారినపడి శారీక మానసిక, ఆర్థిక, సామాజిక రంగాలలో కుమిలిపోవాల్సి వస్తుందన్నారు. ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ను గుర్తించే అవగాహన గ్రామాల్లో ప్రతి ఒక్కరికి కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఎంపీహెచ్ ఈఓ శ్రీను, కుసుమ, కష్ణయ్య, ఏఎన్ఎమ్‌లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్దెబస్సు ఓనర్సుల సమావేశం

పీలేరు, నవంబరు 07 ప్రభాతవార్తః

స్థానిక డిపో కార్యాలయంలో డిపో మేనేజరు బండ్లకుమార్‌ఆధ్వర్యంలో అద్దె బస్సులు యజమానులతో మాట్లాడుతూ అద్దెబస్సులు సమయపాలన పాటిస్తూ సర్వీసు చేయాలని అలాగే ఏఎమ్ఎఫ్ సూచించిన ఆర్జీలను ఎప్పటి కప్పుడు అటెండ్ చేసుకుని దారి మద్యలో ఫెయిలూర్ కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. నియమనిబంధనలు ఉల్లంగించరాదని, అటువంటివారిపై తగిన చర్యలు ఉంటాయని తెలిపారు. అద్దెబస్సు ఓనర్లు, కండెక్టర్ల సర్వీసు సమయంకు ముందుగా విధులకు హాజరు అయ్యేటట్లుగా చూసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐగారు, అద్దెబస్సుల యజమానులు పాల్గొన్నారు.

## మైక్రోఫైనాన్స్ సంస్థల ఆగడాలు అరికట్టాలి

**బి,కోడూరు, నవంబర్7 ప్రభాతవార్త:**

మైక్రోఫైనాన్స్ సంస్థల ఆగడాలను అరికట్టాలని శ్రీనిధి ఏజీఎం రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బి.కోడూరు మండల సమాఖ్య కార్యాలయంలో వీఓ వేల రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆయన సూచనలు ఇస్తూ శ్రీనిధి ఓడీలను రికవరి చేయడంతో పాటు కొత్త రుణాలు మంజూరు అంశాలపై వివరించడంతో పాటు అలాగే సీఐఎఫ్ రికవరి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీ సుబ్బారెడ్డి, ఏపీఎం సీతారామిరెడ్డి , తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ చేతులమీదుగా అవార్డును అందుకున్న బద్వేలు విద్యార్థి

**బద్వేలు అర్బన్, నవంబర్7 ప్రభాతవార్త :**



పట్టణంలోని శివానగర్‌కు చెందిన కార్తీక్ అనే విద్యార్థి మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో గవర్ణర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్య పురస్కార్ అవార్డును స్వీకరించారు. ఇతను పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ మేరకు ఈ విద్యార్థికి అవార్డు రావడంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, పాఠశాల స్కౌట్ మాస్టర్ కొలిశెట్టి శివప్రసాద్‌రావు, ఉపాధ్యాయులు రామ్మోహన్ బాబు, చింతంరెడ్డి రామచంద్రా రెడ్డి, నాగేశ్వరరావు, కొండయ్యలు కార్తీక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల స్కౌట్స్ మరియు గైడ్స్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం చెట్ల సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ చేసి సంతోషాని న్ను వ్యక్తం చేశారు.

## గ్యారెజీ సమస్యలపై సమావేశం

**జమ్మలమడుగు, నవంబరు 7, ప్రభాతవార్త:**



ఏపీఎస్ఆర్టీసీ జమ్మలమడుగు డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ డిపో ఉద్యోగస్తులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సులను స్వయంగా తనిఖీలను చేసి బస్సుల కండీషన్ గురించి గ్యారేజీ కార్మికులను అడిగి తెలుసుకున్నారు. గ్యారేజీ కార్మికులు బసఉ్సలను కండీషన్‌లో ఉంచుకోవడానికి వారికి ఏవైనా పరికరాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. బ్రేక్ స్టీరింగ్ క్లచ్ తప్పనిసరిగా చెక్ చేసుకోవాలన్నారు. ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత తమ అందరి మీద ఉన్నదని గుర్తు చేవారు. ఈ సమావేశంలో గ్యారేజీ ఇన్‌ఛార్జి కంభగిరి స్వామి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## 9 నుంచి వైఏపీ నీట్స్ జగన్

**దువ్వూరు, నవంబరు 7, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రతి గ్రామ సచివాలయంలో ఈనెల 9 నుంచి వైఏపీనీట్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు జరిగిన మంచిని అధికారులు తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు ఒక సచివాలయ పరిధిలో ముగ్గురు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొని ఆ సచివాలయ పరిధిలో గ్రామాల వారీగా ఎంత నగదు బదిలీ చేశాము, ఎంత మేరకు లబ్ధి జరిగింది అన్న దానిపై ప్రతి ఒక్కరికి తెలుపుతామన్నారు. ఆర్‌బీకేలు, సచివాలయాల ఏర్పాటు, స్కూళ్ళు, ఆసుపత్రులు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని వివరిస్తామన్నారు. ఆరోగ్యసురక్ష ద్వారా ప్రతి ఇంటికి జరిగిన ప్రయోజనాలు వివరిస్తామన్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని గుడిపాడు గ్రామ సచివాలయంలో ఈనెల 9నమొదలవుతుందన్నారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అమలు కాకపోతే దరఖాస్తు చేసుకుంటే వెంటనే అందజేస్తామన్నారు.

## రెండు స్కూటర్లు ఢీ : స్కూటరిస్టులకు తీవ్ర గాయాలు

**రామాపురం, నవంబరు 7, ప్రభాతవార్త:**



కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని మండలాల పరిధిలో కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ మేదరపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్లు ఢీకొని శివ మరో వ్యక్తికి తలలకు తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై కొండారెడ్డి తెలిపారు. వీరబల్లి మండలం ఉప్పరపల్లి శివ, రామాపురం మండలం గోపగుడిపల్లె సమీపంలో ఉన్న హెచ్‌పీ గ్యాస్ పైపులైనులో పనిచేస్తున్న శివలు స్కూటర్లు ఇంటికి వెళ్తుండగా మేదరపల్లి వద్దకు రాగానే కుక్కను తప్పించబోయి రామాపురం నుంచి కడప వైపు వెళ్తున్న స్కూటరును ఢీకొన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై స్థలాన్ని చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108లో రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**పులివెందుల రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త ః**



కార్తీక మాసం సందర్భంగా ప్రతి సోమవారం శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పులివెందుల డిపో మేనేజరు గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం డీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ యాగంటి, మహానంది, నందవరం, రామేశ్వరం, కన్యతీర్థంలకు ప్రతి కార్తీక సోమవారం ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని తెలిపారు. పెద్దలకు రూ.550, పిల్లలకు రూ.300 టికెట్ ధర నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఉదయం 9.00నుండి సాయంత్రం 5.00గంటల వరకు ఆన్‌లైన్‌లో కూడా ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకోవచ్చని చెప్పారు. అలాగే శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు బస్సులు అద్దెకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని డిపో మేనేజరు చెప్పారు. బాడుగ కిలో మీటరుకు రూ.62 ఉండగా అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం రూ.57కే ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రోజుకు 480కిలోమీటర్లు ప్రయాణం సాగిస్తుండగా భక్తుల సౌకర్యార్థం 420కిలోమీటర్లకు తగ్గించినట్లు తెలిపారు. ప్రైవేటు వాహనాలకు, ఇతర రాష్ట్రాలకు ట్యాక్స్ కట్టాలని, అదే ఆర్టీసీ బస్సు అద్దెకు తీసుకుంటే ఇతర రాష్ట్రాలకు ట్యాక్స్ కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మండల సమస్యలపై మంత్రి పెద్దిరెడ్డికి విన్నవించిన ఎంపిపి

**వీరబల్లి, నవంబర్07,ప్రభాత వార్త:**

మండలంలోని పలు సమస్యలపై మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మంగళవారం ఫోన్ ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని గుర్రప్పగారిపల్లె, పెద్దివీడు గ్రామ పంచాయితీలలో రైతులు కరెంట్ లో ఓల్టేజ్ సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారన్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి రెండు గ్రామ పంచాయితీలకు త్వరలోనే సబ్‌స్టేషన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి పెద్దిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## స్కౌట్‌తో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతుంది

**– జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్**

**రాయచోటి, నవంబరు 7, ప్రభాతవార్త:**



స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు క్రమశిక్షణతో రోల్ మోడల్‌గా ఎదగాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ ఆకాంక్షించారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 74 ఫౌండేషన్ డే సందర్భంగా మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్ అధికారులు, విద్యార్థులు గౌరవ సూచికంగా కలిశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ గుర్తుతో కూడిన ఫౌండేషన్ డే స్టిక్కర్లు, పోస్టర్లను కలెక్టరుకు అందజేశారు.

**స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే**



స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కోరారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 74వ ఫౌండేషన్ డే సందర్భంగా మంగళవారం జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్ అధికారులు ఎమ్మెల్యేని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా విద్యార్థులకు మంచి క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం, పురుషోత్తం, డిప్యూటీ డీఈవో వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్‌బాబు, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మికర్, స్కౌట్స్ అండ్‌గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో జరిగిన అభివృద్ధి జిల్లాకే ఆదర్శం

**– వైకాపా జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి**

**తంబళ్లపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:**



పెద్దిరెడ్డి కుటుంబం ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందనే ప్రతీతికి నిదర్శనం. గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గం నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచి అన్నమయ్య జిల్లాకే ఆదర్శంగా నిలవడం వెనక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నట్లు జిల్లా వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు. ఈనెల 10న చేపట్టిన సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నేడు సచివాలయ వ్యవస్థతో పరిపాలన క్షేత్రస్థాయిలో సాగి ప్రజాపాలన దేశానికే ఆదర్శమైందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సామాజిక సాధికారిక సాధించిన ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చేపట్టిన బస్సు యాత్రకు అన్ని వర్గాల ప్రజలు హాజరై బ్రహ్మరథం పట్టాలని ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఆరు మండలాల వైకాంపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆరు మండలాల వైకాపా మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రూ.47.24కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

**– ఈనెల 9న పులివెందులలో సీఎం పర్యటన**

**పులివెందుల, నవంబర్ 7, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 9, 10తేదీలలో రెండు రోజుల కడప జిల్లా పర్యటనకు రానున్నారు. ఇందులో భాగంగా ఈనెల 9న పులివెందులకు రానున్నారు. పట్టణంలో సుమారు రూ.47.24కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. రూ.14.40కోట్లతో శిల్పారామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. రూ.5కోట్లతో నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయాన్ని, ఏపీకార్ల్‌లో రూ.12కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీని ప్రారంభోత్సవం చేయనున్నారు. అదే ప్రాంతంలో ఢిల్లీ ప్రైవేటు యూనివర్సిటీ ఆధ్వర్యంలో రూ.15కోట్లతో నిర్మించనున్న నారాయణ స్వామి గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భూమిపూజ చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ముఖ్యమంత్రి ప్రారంభించే పలు అభివృద్ధి కార్యక్రమాలను మంగళవారం జిల్లా కలెక్టరు విజయ రామరాజు, ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్‌లు పరిశీలించారు.

## ఇంజినీరింగ్ విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి

**– కరస్పాండెంట్ సుబ్బయ్య**

**రాయచోటి, నవంబరు 7, ప్రభాతవార్త:**



రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల అభ్యున్నతికి తమ సంస్థ అహర్నిశలు కృషి చేస్తుందని కళాశాల కరస్పాండెంట్ కె.పి.వి. సుబ్బయ్య అన్నారు. శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల 23వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల కరస్పాండెంట్ కేపీవీ సఉుబ్బయ్య మాట్లాడుతూ గత 23 సంవత్సరాల నుంచి వెనకబడిన రాయచోటి పరిసర ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా సాంకేతిక విద్యను అందిస్తూ ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ఘనత శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల సొంతమని అభిప్రాయపడ్డారు. శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల పూర్వపు విద్యార్థులు బ్యాంకింగ్, సాఫ్ట్‌వేర్, ఇస్రో, వ్యాపార, అఖిల భారత స్థాయి ప్రభుత్వం ప్రైవేటు రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు. గత 23 సంవత్సరాల నుంచి కళాశాలను ఆదరించిన విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కళాశాలలో ర్యాగింగ్ రహిత, క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్య, పరిసరాలు, ల్యాబ్‌లు తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా.బాలాజీ, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాల యజమానులకు అవగాహన

**– తహసీల్దార్ పుల్లారెడ్డి**

**ఓబులవారిపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం దీపావళి పండగ సందర్భంగా టపాసులు అంగళ్లకు అనుమతులు కోసం టపాసులు యజమానులు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి టపాసుల భద్రత వాటి నియమ నిబంధనలు యజమానులకు తహసీల్దారు పుల్లారెడ్డి వివరించారు. ప్రమాద భద్రతా నియమాలు పాటించాలని నిర్ణయించిన ప్రదేశంలో అమ్మకాలు జరగాలన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టపాసుల దుకాణాల యజమానులు, హెడ్ కానిస్టేబుల్ కొండయ్య, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు తదిరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

**ఓబులవారిపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:**



మండలంలోని జె.ఓటిపల్లి గ్రామానికి చెందిన మదనపల్లి లక్ష్మీనారాయణ అప్పుల బాధ తాళలేక పురుగు మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లాడు. చికిత్స నిమిత్తం తిరుపతి ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

## నాడు-నేడు పనుల వేగం పెంచండి

**చిన్నమండెం, నవంబర్ 7(ప్రభాతవార్త):**



మండలంలోని వివిధ పాఠశాలలో ఫేస్-2లో జరుగుతున్న నాడు-నేడు నిర్మాణాలను వేగం పెంచాలని డిప్యూటీ డీఈఓ వరలక్ష్మీ తెలిపారు. మంగళవారం ఎంఆర్‌సీలో నాడు-నేడు పనులు జరుగుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిర్మాణాలతో పాటు పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై ఎంఈఓ శివానాయక్, ఆంజనేయులునాయుడుకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శాంతిభద్రతలపై నిఘా పెంచండి : ఎస్ఐ

**గాలివీడు, నవంబర్ 7(ప్రభాతవార్త):**



గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలపై నిఘా పెంచాలని గ్రామ సచిఆలయాల మహిళా పోలీసులకు ఎస్ఐ వెంకటశివ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మహిళా సంరక్షణ కార్యదర్శులతో స్థానిక సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చోరీలు, ఘర్షణలు, బాల్య వివాహాలు, అసాంఘిక కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలా వ్యవహరించాలన్న అంశాలపై మహిళా పోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మహిళా సంరక్షక కార్యదర్శినిలు పాల్గొన్నారు.

## సూరపురాజుపల్లెలో జగనన్న సురక్ష



**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరికి ఆరోగ్యవంతుల్ని చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తహశిల్దారు రామ్మోహన్ సూరపురాజుపల్లె సర్పంచ్ దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు అన్నారు. మంగళవారం మండలంలోని సూరపురాజుపల్లె, గంగురాజుపోడు గ్రామాలకు చెందిన గ్రామస్థుల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చక్కటి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, 2 గ్రామాల ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో ఉన్నవారి ఇంటికే వెళ్లి వైద్యసేవలు అందజేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రమేష్, సందీప్, ఆసియా, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మవరం నారాయణరెడ్డిని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటాం

**ఓబులవారిపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలం బొమ్మవరం గ్రామానికి చెందిన బొమ్మవరం నారాయణరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయన అనారోగ్య గురించి తెలుసుకొని మంగళవారం ఆయన స్వగృహంలో ముక్కా సాయి వికాస్‌రెడ్డి ఆయన ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. మా ఫౌండేషన్ ద్వారా అన్ని విధాలా ఆదుకుంటామని అధైర్యపడొద్దని ఆయన ఆరోగ్యంగా ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నామని ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్‌లో మాయాజాలం

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 7 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలోని న్యూక్రిష్ణానగర్ సమీపంలో ఒక మినరల్ వాటర్‌ప్లాంట్‌లో పలురకాల కెమికల్ ్స వాడడంతో కొంతమంది ప్రజలు దుర్వాసన వెదజల్లుతున్నాయని దీనిపై సంబంధిత పంచాయతి అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు. వారం రోజులుగా ఈ నీటిని తాగలేకున్నామని, పంచాయతి అధికారులు దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

## ఎస్ఆర్ఐటీలో రక్తదాన శిబిరం

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 7, ప్రభాతవార్త:**



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీదీప బ్లడ్ బ్యాంక్ వారు బీటెక్, ఎంబీ విద్యార్థులకు రక్తదాన శిబిరం నిర్వహించారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలను నిలబెట్టవచ్చన్నారు. దీప బ్లడ్ బ్యాంక్‌కు చెందిన డా.ఎం.సాయిగిరిధర్ మాట్లాడుతూ ఎస్ఆర్ఐటీ బీటెక్ మరియు ఎంబీఏ విద్యార్థులు 125 మంది రక్తదానం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకల్యాణ్‌రెడ్డిలు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఎంతో గొప్ప మనసుతో రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, అకడమిక్ డీన్ డా.వై.సుబ్బారెడ్డి, హెచ్ఓడీలు, పీడీ చరణ్ రెడ్డి, ఏవో జగదీశ్వర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఈపీ ప్రభుత్వంలో రైతులకు స్వర్ణయుగం

**5వ ఏడాది 2వ విడత వైఎస్సార్ రైతు భరోసా**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి**

**బద్వేలు అర్బన్, నవంబర్7 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా తూ.చ. తప్పకుండా అమలు చేసి ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు చేరే విధంగా సచివాలయ వ్యవస్థలను తీసుకురావడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు అన్నారు. మంగళవారం వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమాన్ని బొజ్జిరెడ్డి కళ్యాణ మండపంలో 5వ సారి రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేలు ప్రాంతంలోని పలువురు రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు , ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయినప్పటికీ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా తప్పకుండా అమలు చేసి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎంతగానో అమలు చేస్తున్నారన్నారు. రైతులకు వైఎస్సార్ రైతు భరోసా సంజీవనిలా ఉపయోగపడుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. బద్వేలు నియోజకవర్గంలోని రైతులకు ఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పున అందజేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల వెల్లువతో బడుగు, బలహీనవర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నారన్నారు. తదుపరి జిల్లాలోని 210481 మంది రైతులకు సంబంధించి రూ84.94కోట్లు మెగా చెక్ బద్వేలు నియోజకవర్గానికి సంబంధించి 14కోట్ల రూపాయల మెగాచెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ రమణారెడ్డి, పంచాయతీరాజ్ సలహాదారు నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అనుడా చైర్మన్ గురుమోహన్, వైసీపీ బద్వేలు పట్టణ అధ్యక్షులు సుందరరామిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి , జడ్పీటీసీ పోలిరెడ్డి, సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ లక్ష్మీదేవి, వ్యవసాయ శాఖ జేడీఏ నాగేశ్వరరావు, ఆత్మ పీడీ విజయలక్ష్మి, డీడీఏ మాధవి, ఏడీఏ నాగరాజు, మురళీధర్‌రెడ్డి , మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్‌నాగం సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి క్రిష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు బోడపాడు రామసుబ్బారెడ్డి, మాధవరెడ్డి,లతో పాటు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మండలాధ్యక్షులు, సర్పంచ్‌లు, మండల వ్యవసాయశాఖాదికారులు, ఉద్యానశాఖాధికారులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

**– మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్**



**పెద్దతిప్పసముద్రం, నవంబరు 7, ప్రభాతవార్త:**

పెద్దతిప్పసముద్రం మండలంలోని బూచిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం బూచిపల్లి గ్రామంలో తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబుతో నేను, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ బూచిపల్లి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంకర్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో తెదేపా గెలుపు గ్యారెంటీ అని వైకాపా పాలనతో ప్రజలు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ పథకాలను అమలు చేసి ప్రజలకు మంచి అభివృద్ధి, సంక్షేమం అందుతుందని రాష్ట్ర ప్రజల సంక్షేమమే మాజీ సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీటీఎం మండలాధ్యక్షులు ఆనందరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ శ్రీనాథరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి మద్దయ్యగారిపల్లి హరిప్రసాద్, మాజీ జడ్పీటీసీ ఈశ్వరప్ప, మురుసుపల్లి కృష్ణారెడ్డి, రైతు అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, బూచిపల్లి స్వామి సుధాకర్‌రెడ్డి, శనకంటి ప్రసాద్, అలేటిపల్లి శ్రీనాథ, మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ ఎండీ మస్తాన్, తుపాకుల సుకుమార్, బి.కొత్తకోట మాజీ సర్పంచ్ షమీ, బీరంగి ఆనంద, బూచిపల్లి మాజీ సర్పంచ్, యూనిట్ ఇన్‌ఛార్జి కేశవ, సురేంద్ర, గంగాద్రి, నాగరాజు, వెంకటేష్, సూరి, నియోజకవర్గంలోని మండలాల సీనియర్ నాయకులు అనుబంధ కమిటీల నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆర్బాటంపై ఉన్న శ్రద్ధ రైతులపై చూపని జగన్ ప్రభుత్వం

**– సంబేపల్లె మండలాన్ని కరవు మండలంలో ప్రకటించకపోతే ఉద్యమిస్తాం – ప్రభుత్వాన్ని హెచ్చరించిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**సంబేపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:**

గత నాలుగు సంవత్సరాలుగా సక్రమంగా వర్షాలు కురవక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే జగన్ ప్రభుత్వం ఆర్బాటాలపైన చూపే శ్రద్ధ రైతులపై చూపడం లేదని టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. సంబేపల్లె మండలంలో సాగు చేసిన వేరుశనగ, టమోటా, మామిడి తదితర పంటలను పరిశీలించి స్థానిక టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉండగా కేవలం 18 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి మిగిలిన వాటిని గాలికి వదిలేయడం బాధాకరమన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లె మండలాన్ని కరవు మండలంగా ప్రకటించకపోవడంపై అధికార పార్టీ నాయకులు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేసేస్తున్నామని ప్రతి గ్రామంలో ఆర్బీకేలు ఏర్పాటు చేశారని అందులో రైతుల కష్టాలను గుర్తించకపోవడం శోచనీయమన్నారు. కరవు ఇంతలా విలయ తాండవం చేస్తుంటే సంబేపల్లె మండలంలో వర్షాలు కురవక సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు అధికారులకు కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కనీసం పశువులు తినేందుకు పశుగ్రాసం లేక రైతులు ట్రాక్టర్ వరిగడ్డి రూ.15వేలు పెట్టి చెన్నూరు, వల్లూరు మండలాల నుంచి కొనుగోలు చేసుకొని పశువులను కాపాడుకుంటున్నారన్నారు. తాగేందుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే నిర్మాణాలు చేసి ఉద్యోగాలు కల్పించి వారి వద్ద నుంచి మెహర్బానీ పొందారు తప్ప ఏ రైతుకు మేలు చేసింది లేదన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ప్రధానంగా నాగిరెడ్డి, రిజర్వాయర్లు ఉన్నాయని వాటికి హంద్రీనివా కాలువల ద్వారా నీటిని నింపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సంబేపల్లె మండలానికి జరికోన రిజర్వాయరు నీరు అందే అవకాశం ఉందని పెండింగ్‌లో ఉన్న కాలువలకు నిధులు వెచ్చించక పనులు నిలిపివేశారన్నారు. తక్కువ డబ్బుతో పనులు పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు. రాయచోటి పాత భవనాలకు మరమ్మతులు చేసి పెయింట్లు వేసి భవనాలు ముందు భాగాన పెద్ద ఆర్చీలు నిర్మించేందుకే ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషి చేస్తున్నారు తప్ప రైతుల బాగుకోసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక అధికారులు సంబేపల్లె మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలని లేనిపక్షంలో కరువు మండలాలుగా ప్రకటించే వరకు రైతుఉలతో కలిసి పోరాడతామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, గోపాల్, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి మట్లి శ్రీనివాసులు నాయుడు, సుబ్బరాజు యాదవ్, టీడీపీ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, భయ్యారెడ్డి, సహదేవంరెడ్డి, రెడ్డప్ప, శేఖర్‌రెడ్డి, రమేష్ యాదవ్, శివ మల్లయ్య నాయుడు, రామచంద్ర, కుంపటి నాగయ్య, సాంబశివారెడ్డి, ఖాదర్ హుసేన్, మాదంబాసిరెడ్డి, కొళ్లపారం సుబ్బారెడ్డి, శేషాద్రి రెడ్డి, డ్రైవర్ రెడ్డయ్య, కళ్యాణ మండపం రమణ, జిరాక్స్ రమణ, సహదేవ, ప్రసాద్, రమణయ్య, తెదేపా నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

